మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

నిర్మల్ అర్బన్, జూలై 5 : మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, పట్టణంలో మైనర్లు వాహనాలు నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మైనర్‌కు ఇచ్చిన వాహనయజమానిపై సైతం కేసు నమోదు చేస్తామన్నారు.

రిజిస్ట్రేషన్ నంబరు లేకుండా తిరిగితే చీటింగ్ కేసు

భైంసా, జూలై, 5: రిజిస్ట్రేషన్ నెంబరు లేకుండా తిరిగితే చీటింగ్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బదావత్ సతీశ్ మహగాం గ్రామానికి చెందిన వ్యక్తి ఉద్దేశపూర్వకంగా రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతుండడంతో ఆ వ్యక్తిపై భారతీయ న్యాయ సంహిత ప్రకారం చీటింగ్ కేసు నమోదు చేసి వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

ఆక్రమణల తొలగింపు

నిర్మల్ అర్బన్, జూలై 5 :నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం ఎదురుగా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న టేలాలను శుక్రవారం మున్సిపల్ అధికారులు ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలగించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు నవీన్ తదితరులున్నారు.

పాఠశాలలో కేబినెట్ ఎన్నికలు

నిర్మల్ చైన్‌గేట్, జూలై,5: నిర్మల్ పట్టణంలోని వాసవి వరల్డ్ పాఠశాలలో శు క్రవారం పాఠశల కేబినెట్ ఎన్నికలు జరిగాయి. బ్యాలెట్ పేపర్‌తో కాకుండా ప్లి క్కర్స్ కార్డులు ఉపయోగించి ఎన్నికలు నిర్వహించారు. అభ్యర్థుల పేర్లు స్క్రీన్ తెరపై నమోదు చేయగా విద్యార్థులు త మ వద్ద ఉన్న ప్లిక్కర్స్ ఉపయోగించి ఓ ట్లు వేసి ఎన్నుకున్నారు. ఇక్కడ పాఠశాల సెక్రటరీ జగదీశ్ రెడ్డి, కరస్పాండెంట్ పోతారెడ్డి, ప్రిన్సిపాల్ శైలజాయ్‌సన్, వైస్‌ప్రిన్సిపాల్ రాహుల్ తదితరులున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సోన్, జూలై 5 : గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ గంగారెడ్డి సూచించారు. శుక్రవారం సోన్ మండలంలోని కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఆయన హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వీటి ద్వారా జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోన్ ఎస్ఐ గోపి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అందరి కృషితోనే అభివృద్ధి

- మాజీ ఎంపీపీ అక్షర

దిలావర్‌పూర్ జూలై 5: అన్ని శాఖల అధికారులు, పంచాయతీల్లో సర్పంచులు, ఎంపీటీసీల అందరి సహకారంలోనే మండల అభివృద్ధికి చేశానని మాజీ ఎంపీపీ అక్షర అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దిలావర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి ఎంపీపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణరాణి, తహసీల్దార్ స్వాతి, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఏపీవో దివ్యరెడ్డి, బన్సపల్లి సహకార సంఘం చైర్మన్ పీవీ రమణారెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బాబురావు, మాజీ జడ్పీటీసీ రమణారెడ్డి, ఎంపీటీసీలు గంగవ్వ, రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

భైంసా టౌన్, జూలై 5 : ఐదు సంవత్సరాల పదవీ కాలం ముగియడంతో మాజీ ఎంపీపీ కల్పన జాదవ్‌ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శాలువా, పూలమాలతో సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలాభివృద్ధికి అధికారుల సహకారం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, నాయకులు గణేశ్‌జాదవ్, ఏపీవో శివలింగం, సీనియర్ అసిస్టెంట్ సురేశ్ చందర్‌గౌడ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తలమడుగు, జూలై 5 : ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డిని కలెక్టర్ రాజర్షి షా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ఎంపీపీ అక్షర దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఇచ్చోడ(సిరికొండ), జూలై 5 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సిరికొండ జడ్పీటీసీ కుమ్రన్ చంద్రకళ పదవీకాలం ముగియడంతో ఆమెను కలెక్టర్ రాజర్షి షా శాలువాతో సన్మానించారు. ఐదేళ్లలో చేసిన సేవలను గుర్తు చేశారు.

బోథ్, జూలై 5 : బోథ్ పట్టణ ఎంపీటీసీ కుర్మె మహేందర్‌ను శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, అప్పల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు భోజన్న, బారే నాగేందర్, దొర రాజశేఖర్, సిరిపురం చందు, ఆడెపు కిరణ్ ఉన్నారు.

తాంసి, జూలై 5 : మండల జడ్పీటీసీగా ఐదు సంవత్సరాలుగా సేవలు అందించి పదవీ కాలం ముగియడంతో ఆయా పార్టీల నాయకులు జడ్పీటీసీ తాటిపెల్లి రాజును శాలువాతో ఆత్మీయంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, తాజామాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సదానందం, అరుణ్‌కుమార్, పులి నారాయణ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మాజీ ఎంపీపీ కల్పన జాదవ్‌ను సన్మానిస్తున్న మండల కార్యాలయ సిబ్బంది

తలమడుగు: మాజీ జడ్పీటీసీని సన్మానిస్తున్న కలెక్టర్

ఇచ్చోడ(సిరికొండ) : మాజీ జడ్పీటీసీని సన్మానిస్తున్న కలెక్టర్

బోథ్ : మహేందర్‌ను సన్మానిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

తాంసి : మాజీ జడ్పీటీసీని సన్మానిస్తున్న నాయకులు

పూరి జగన్నాథుని సేవలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, జూలై 5 : ఒడిస్సాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పూరిజగన్నాథ్ ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయంలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే జాదవ్ అనిల్

అబాకస్‌లో వాసవి విద్యార్థి ప్రతిభ

నిర్మల్ అర్బన్, జూలై 5 : నిర్మల్ పట్టణంలోని వాసవీ వరల్డ్ పాఠశాలకు చెందిన గాజుల శ్రేయాస్ ఇటీవల హైదరాబాద్‌లో సిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రెయిన్ జిమ్ అండ్ మెంటల్ ఆర్థమెటిక్ కాంపిటేషన్‌లో అడ్వాన్స్ లెవల్-3లో పాల్గొని ప్రతిభ కనబర్చాడు. మూడో స్థానంలో నిలిచిన శ్రేయాస్‌ను శుక్రవారం పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో వాసవి వరల్డ్ స్కూల్ సెక్రటరీ జగదీశ్ రెడ్డి, కరస్పాండెంట్ పోతారెడ్డి, ప్రిన్సిపాల్ జాయ్‌సన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రేయాస్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విద్యార్థులతో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య

ఎదులాపురం, జూలై 5: దేశ వ్యాప్తంగా ఈనెల 1 నుంచి అమలైన నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి భోనగిరి సౌజన్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో డీఎల్ఎస్ఏ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి భోనగిరి సౌజన్య హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిత, జిల్లా కోఆర్డినేటర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, అధ్యాపకులు, డీఎల్ఎస్ఏ సిబ్బంది శశికళ, కృష్ణవేణి, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మల పుస్తకాలతో పఠనాసక్తి

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జూలై 5 : బొమ్మల పుస్తకాల వల్ల విద్యార్థుల పఠనాసక్తి పెరుగుతుందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో బొమ్మల పుస్తకాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లో కలిసి విడుదల చేశారు. ఇక్కడ డీఈవో రవీందర్ రెడ్డి, రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ రాష్ట్ర మేనేజర్ నరసింహా చారి, సంస్థ ప్రాజెక్టు అధికారులు నితిన్ కుమార్, ప్రవీణ్ కుమార్, రవి, నర్సయ్య తదితరులున్నారు.

ఎక్స్‌కవేటర్ సీజ్ చేసిన అధికారులు

ఇచ్చోడ, జూలై 5 : మండలంలోని మాదాపూర్ శివారులో అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను శుక్రవారం మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. మైనింగ్ ఏడీ రవీందర్ రచ్చ మాట్లాడుతూ, ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో అనుమతి లేకుండా విచ్చలవిడిగా మొరం తవ్వుతున్నారని పేర్కొన్నారు. ఎక్స్‌కవేటర్‌ను సీజ్ చేసి రూ.25 జరిమానా విధించినట్లు తెలిపారు. ఇక్కడ మైనింగ్ అసిస్టెంట్ రమేశ్, ఇచ్చోడ డిప్యూటీ తహసీల్దార్ రామారావ్, సిబ్బంది ప్రసాద్, పోలీసులున్నారు.

నేరడిగొండ, జులై 5 : మండలంలోని కుప్టి శివారు ప్రాంతంలో శుక్రవారం కొందరు అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతుండగా ఎక్స్‌కవేటర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు మైనింగ్‌శాఖాధికారులు, రెవెన్యూ అధికారులు తెలిపారు. మైనింగ్‌శాఖ అధికారి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ రమేశ్ నేరడిగొండకు చెందిన వ్యక్తికి సంబంధించిన ఎక్స్‌కవేటర్‌ను సీజ్ చేయడంతోపాటు రూ.50 వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారి

నర్సాపూర్(జి) జూలై, 5: నర్సాపూర్(జి) మండల ప్రత్యేకాధికారిగా అంజిప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్(జి) మండల పరిషత్ సభ్యుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తురటి గ్రామంలో వన మహోత్సవ భాగంలో నర్సరీ సందర్శించారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా గ్రామాలలో మురుగునీరు నిల్వకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఏఈవో రమ్య ఉన్నారు.

ఖానాపూర్, జూలై 5: ఖానాపూర్ మండల ప్రత్యేకాధికారిగా శుక్రవారం జిల్లా సీపీవో బాబురావు బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ అధికారిగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. ఇక్కడ ఎంపీడీవో సునిత, సూపరింటెండెంట్ స్వామి, ఎంపీవో చంద్రశేఖర్, సిబ్బంది మదన్‌మోహన్, శ్రీధర్, సాగర్, రమేశ్ తదితరులున్నారు.

పౌరసరఫరాల దుకాణం ప్రారంభం

నేరడిగొండ, జూలై 5 : మండలంలోని ఆరెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌరసరఫరాల దుకాణాన్ని శుక్రవారం ప్రారంభించారు. గతంలో సుదూరంలో ఉన్న లింగట్ల గ్రామానికి రేషన్ బియ్యం, సరకులను తీసుకొని రావడం చాలా ఇబ్బందిగా ఉండేదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఇటీవల గ్రామానికి కొత్తగా దుకాణం రావడంతో ఇబ్బందులు తొలిగాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద రాథోడ్ కమల్‌సింగ్, మాజీ సర్పంచ్ రవిందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హాకీ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

ఎదులాపురం,జూలై 5: సౌత్‌జోన్ జాతీయ జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు బీ గోవర్ధన్ రెడ్డి, కె.పార్థసారిథి తెలిపారు. కొడప ప్రదీప్‌కుమార్, వెట్టి సుదర్శన్ 6వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని పులివెందులలో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొంటారన్నారు. ఈ నెల 11 నుండి 16 వ తేదీ వరకు అక్కడే జరిగే దక్షిణభారత జాతీయ స్థాయి జూనియర్ హాకిపోటీల్లో పాల్గొంటాన్నారు. జట్టుకోచ్‌గా వై.శేఖర్ వ్యవస్తారన్నారు.

అర్ధరాత్రి పోలీసుల స్పెషల్ డ్రైవ్


అర్ధరాత్రి కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

నిర్మల్ అర్బన్, జూలై 5 : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం అర్ధరాత్రి పట్టణ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని కొన్ని ముఖ్య ప్రదేశాల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా రోడ్లపై అనవసరంగా తిరుగుతున్న కొంత మంది యువకులను పోలీసులు పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈస్పెషల్ డ్రైవ్‌లో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఐలు సాయి, రాజశేఖర్, రవి, స్పెషల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

భైంసా కవికి శ్రీశ్రీ కళావేదిక ప్రశంసా పురస్కారం

భైంసా, జూలై, 5 : ఐఎస్‌వో గుర్తింపు పొందిన శ్రీ శ్రీ అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక కళావేదిక భైంసా కవి జాదవ్ పుండలిక్ రావు పాటిల్‌కు ప్రశంసా పురస్కారం ప్రదానం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణానికో మొక్క నాటుదాం అనే అంశంపై నిర్వహించిన కవిత పోటీలో ప్రతిభను కనబరిచినందున ఈ పురస్కారం వచ్చినట్లు ఆయన తెలిపారు.

షీటీం అవగాహన సదస్సు

ఎదులాపురం, జూలై 5: జిల్లా కేంద్రంలోని చావరా అకాడమీ పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఐటీ కోర్ డీఎస్పీ హసీబుల్లా మాట్లాడుతూ, వేధింపులకు గురువుతున్న ఎవరికీ భయపడకుండా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైం నంబర్1930, షీటీం నంబర్ 8712659953కి కాల్ చేయాలన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్1098 కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే కొత్త చట్టాలపై అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు రియాజ్, జీ సత్యమోహన్, సుశీల ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నార్నూర్, జూలై 5: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్ వైద్య సిబ్బందికి సూచించారు. గాదిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతకుముందు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వైద్యం అందిస్తున్న తీరును పరిశీలించారు. ఇక్కడ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, హెచ్ఈవో తులసీదాస్, హెచ్ఈవో రవీందర్ వైద్య సిబ్బంది ఉన్నారు.

రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, జూలై 5 : నిర్మల్ పట్టణంలో శుక్రవారం అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిడ్స్ అథ్లెటిక్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో మంజులాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ద పద్మ తెలిపారు. 12 సంవత్సరాలలోపు బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో అర్చన, 400 మీటర్ల పరుగుపందెంలో నూనె మేదశ్రీలు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

సమాజ సేవకుడిని సన్మానం

భైంసా, జూలై, 5: కుభీర్ మండలానికి చెందిన సమాజ సేవకుడు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మన్ సాప పండరికి ఇటీవల గౌ రవ డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ పూ లమాల, శాలువాతో సత్కరించారు. ఇందు లో మాజీ ఎంపీపీ రజాక్, శ్రీనివాస్, రాజేశ్వర్, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

నార్నూర్, జూలై 5: విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారినపడకుండా ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యాధికారి రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. 55 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షుడు చౌహన్ చరణ్‌దాశ్, ల్యాబ్ టెక్నీషియన్ సురేశ్, ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, తదితరులున్నారు.

జైనథ్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

జైనథ్, జూలై 5 : మండలంలోని గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన నరహరి ఉద్యోగోన్నతిపై జడ్పీహెచ్ఎస్ పెండల్‌వాడ పాఠశాలకు బదిలీ కావడంతో శుక్రవారం ఎంపీటీసీ తోట రమ రమేశ్, గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ప్రపుల్‌కుమార్, గంగన్న వెంకటేశ్వర్లు, సుశీల్ సైతం ఉద్యోగోన్నతిపై వేరే పాఠశాలకు బదిలీ కావడంతో వీరిని సైతం గ్రామస్తులు సన్మానించి వీడ్కోలు పలికారు.

ముథోల్, జూలై, 5 : మండలంలోని తరోడాలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు అరుంధతి పదోన్నతిపై బాసర జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లారు. పాఠశాల సిబ్బంది, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు అరుంధతిని శాలువాతో సన్మానించారు. ఇక్కడ ఎంపీటీసీ బండారి గంగాధర్, సర్పంచ్ శ్వేత రవికిరణ్ గౌడ్, ఉపాధ్యాయురాలు నీలిమ, పాఠశాల చైర్మన్ భూషి రాధ, గ్రామస్తులు చిన్నన్న, చిన్న మోనాజీ, తదితరులున్నారు.

ముథోల్: ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్

ఎదులాపురం, జూలై 5: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ అన్నారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం కొమురం భీమ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో టీపీపీఎస్సీ వద్ద ఆందోళనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించారన్నారు. అందరినీ విడుదల చేయాలని సీఎం పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దత్తాత్రి, నాయకులు శేకర్, పీవైఎల్ జిల్లా నాయకుడు మారుతిలున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఉట్నూర్/నేరడిగొండ/ఇంద్రవెల్లి/జైనథ్, జూలై 5 : పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ జాతీయ నాయకులు అన్నారు. శుక్రవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదినం పురస్కరించుకొని పలు గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, జూలై, 5 : క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా శుక్రవారం బాసర, ముథోల్ మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి నిరుపేదలకు ఎంతో అండగా ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వనమహోత్సవంలో భాగంగా నాయకులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ విట్టల్, ఆర్ఐ నారాయణ, ఎంపీడీవో రాములు నాయక్, ఏపీవో శిరీష, బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

మాట్లాడుతున్న ఫారెస్ట్ అధికారి ప్రణయ్‌కుమార్

బోథ్, జూలై 5 : బోథ్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఐదో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఫారెస్ట్ అధికారి ప్రణయ్‌కుమార్, ప్రిన్సిపల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మాధవి, ఉపాధ్యాయులున్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

బోథ్ : ఘన్‌పూర్‌లో నిల్వ నీటిని పారబోయిస్తున్న వైద్య సిబ్బంది

ఖానాపూర్: పూలకుండీల్లోని నిల్వ నీటిని తొలగిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం

ఖానాపూర్, జూలై 5: పరిశుభ్రత పాటించడంలో ప్రజలంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. శుక్రవారం రాజీవ్‌నగర్, ఇంద్రానగర్ కాలనీల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. నివాస గృహల్లో పూల తొట్టిల్లో నిల్వ ఉన్న వర్షం నీటిని తొలగింపజేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోశ్, నాయకులు, వార్డు అధికారులున్నారు.

బోథ్, జూలై 5 : మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాత టైర్లు, డ్రమ్ములు, కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఘన్‌పూర్, ధన్నూర్(బీ), కుచులాపుర్, దంపత్ నాయక్ తండా తదితర గ్రామాల్లో వైద్య సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు, జూలై 5 : వర్షాకాలం దృష్ట్యా ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. టైర్లు, డ్రమ్ములు, కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. సుంకిడిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో, కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సారంగాపూర్, జూలై 5 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ వేదవ్యాస్ అన్నారు. మండలంలోని జామ్ గ్రామంలో డ్రైడేఫ్రైడేలో పాల్గోన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు రావన్నారు. ఇక్కడ కార్యదర్శి అశోక్, ఏఎన్ఎం రాధ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుభీర్, జూలై 5 : మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో దోమలు ప్రబలి రోగాలు వ్యాప్తిచెందే అవకాశం ఉందని కుభీర్ జేపీఎస్ విజయ్ సూచించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే సందర్భంగా కుభీర్‌లోని పలు కాలనీలలో అంగన్వాడీ టీచర్లు సత్యశీల, యశోద, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బందితో కలిసి కాలనీలలోని ఇంటి పరిసరాలను పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న టైర్లు, పగిలి పోయిన కుండల్లో నీటిని పారబోయించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కుంటాల : పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

నిర్మల్ అర్బన్, జూలై 5 : విద్యార్థులు నాటిన మొక్కలను సంరక్షించాలని ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్, ప్రధానోపాధ్యాయులు సిద్ద పద్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మంజులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భైంసాటౌన్, జూలై 5 : మండలంలోని మహాగాం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా హెచ్ఎం ఎం. దేవిదాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, నరేందర్‌రెడ్డి, హరీశ్, రాగిని, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, జూలై, 5 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.